Namasthe Telangana Dt 07/05/14.

# ఎండాకాలంలోనే మెట్రో పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి

- ట్రాఫిక్ అడ్డంకులు తొలగించాలి
- 15 రోజుల్లో వ్యర్థాల తీసివేతకు ప్రత్యేక డ్రైవ్
- మెట్రో పనులు పరిశీలించిన జీహెచ్ఎంసీ కమిషనర్

సిటీబ్యూరో, టీ మీడియా : 'వచ్చేది వర్షాకాలం..మెట్రో పనులు త్వరగా పూర్తి చేయండి.. ట్రాఫిక్‌కు ఇబ్బందుల లేకుండా అడ్డంకులన్నీ తొలగించండి' అని జీహెచ్ఎంసీ కమిషనర్ సోమేష్‌కుమార్ హెచ్ఎంఆర్ అధికారులకు సూచించారు. హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ఎల్అండ్‌టీ అధికారులతో కలిసి ఆయన కారిడార్-3లోని పనులను మంగళవారం పరిశీలించారు. బేగంపేట నాలా, ఉప్పల్ మెట్రోస్టేషన్, ఉప్పల్ మెట్రో డిపోల్లో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బేగంపేట ఫ్లైఓవర్ నుంచి ఉప్పల్ వరకు పిల్లర్లు, వయాడక్ట్, స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారో అధికారుల నుంచి ఆరా తీశారు. బేగంపేట నాలా వద్ద వయాడక్ట్ బిగింపుతో ట్రాఫిక్ సమస్య ఎదురయ్యే అవకాశం ఉండటంతో, అక్కడే ఉన్న లింకు రోడ్డును కలిపేలా తాత్కాలికంగా రోడ్డును నిర్మించి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగిస్తామన్నారు. వర్షాకాలం సమీపిస్తే ఈ ప్రాంతాల్లో ఇబ్బందుల తలెత్తే అవకాశం ఉందని అధికారులను హెచ్చరించారు. ఆలోగా పనులు పూర్తి చేయడానికి ప్రయత్నించండని సూచించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎంఆర్, ఎల్అండ్‌టీలు సంయుక్తంగా 15 రోజుల్లోగా నిర్మాణ వ్యర్థాల(డెబ్రీస్)ను తొలగించడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. పిల్లర్ పనులు పూర్తయిన వెంటనే బారికేడింగ్ తొలగించి, ధ్వంసమైన రోడ్లను పునర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో కమిషన్‌తోపాటు జీహెచ్ఎంసీ ఇంజినీర్ ఇన్ చీఫ్ ధన్‌సింగ్, హెచ్ఎంఆర్ సీజీఎం జియాఉద్దీన్, ఎల్అండ్‌టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంపీ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మెట్రో పనులు పరిశీలిస్తున్న సోమేశ్‌కుమార్, ఎన్వీఎస్‌రెడ్డి, తదితరులు

